
# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టండి

**కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే..**

- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- భూదాన్‌పోచంపల్లిలో ఇంటింటి ప్రచారం



భూదాన్‌పోచంపల్లిలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి అక్టోబర్ 27 : రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ప్రజలు బీఆర్‌ఎస్‌కు మళ్లీ పట్టం కట్టాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లిలోని 1, 2, 4, 6, 7, 9 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు నూతన మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ఆగమైపోతామని, కరెంట్, నీటి కష్టాలు తప్పవన్నారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రగతి ఫలాలు అందాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేశారన్నారు. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రాష్ట్రాన్ని సుభిక్షంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఖిల్లాపై గులాబీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, మాజీ ఎంపీపీ సార సరస్వతీ బాలయ్యగౌడ్, జిల్లా నాయకులు తడక రమేశ్, అంకం పాండు, చింతకింది కిరణ్, బీఆర్‌ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సీత వెంకటేశం, ప్రధాన కార్యదర్శులు గునిగంటి మల్లేశంగౌడ్, సీతాశ్రవణ్, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, గుండు మధు, కర్నాటి రవీందర్, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, కుడికాల అఖిలాబలరామ్, కొంగరి కృష్ణ, దారెడ్డి మంజులావేణుగోపాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు నుశ్రత్ సుల్తానా, అజ్జు, జల్లి నర్సింహ, రావుల శ్రీనివాస్, నాయకులు దారెడ్డి మల్లారెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, మునుకుంట్ల బాలచంద్రం, కొండమడుగు రోషన్, కొయ్యడ శ్రీనివాస్, కొమ్ము శ్యామ్, చేరాల నర్సింహ, బోగ కిరణ్, పెద్దల శేఖర్, జింకల యాదగిరి, సంగం చంద్రయ్య, తంగెళ్ల దశరథ, ఎడ్ల లింగస్వామి, పోతగల దానయ్య, గుండు ప్రవీణ్, కర్నాటి అంజమ్మ, గుండు రాజేశ్వరి, మసనం యాదమ్మ, విజయ, కుసుమ పాల్గొన్నారు.



బండసోమారంలో కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## కుట్రల కాంగ్రెస్‌పై ఆగ్రహ జ్వాలలు

**సంక్షేమ పథకాలు నిలిపివేయమనడంపై నిరసనల వెల్లువ**

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 27 : రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంపై ప్రజల్లో పెద్ద ఎత్తున ఆగ్రహజ్వాలలు రేకెత్తాయి. మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుల శవయాత్రలు చేపట్టి, దిష్టిబొమ్మలను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రైతు బంధు, దళిత బంధు పథకాలను నిలిపి వేయాలంటూ ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ నాయకులు కోరడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ నాయకులను ప్రజలు గ్రామాల్లోకి రానివ్వరని చెప్పారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాశ్‌గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్లు ఎడ్ల సత్తిరెడ్డి, బల్గూరి మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణగౌడ్, కేశవపట్నం రమేశ్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు కంచి మల్లయ్య, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు జక్క రాఘవేందర్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, కాటిక జంగయ్య, అబ్బగాని వెంకట్‌గౌడ్, ఓరుగంటి రమేశ్‌గౌడ్, గౌరారం నరేశ్, భాస్కర్, యాకూబ్, గోవర్ధన్, హరికృష్ణ, లక్ష్మణ్, బాలరాజు, మధు, ప్రవీణ్, ధనుంజనేయులు, సర్పంచులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా చేపట్టాలి

- రాచకొండ జాయింట్ సీపీ తరుణ్ జోషి, కలెక్టర్ హనుమంత్ కే జెండగే



అరోరా ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాచకొండ పోలీస్ జాయింట్ కమిషనర్ తరుణ్ జోషి, కలెక్టర్ హనుమంత్ కె.జెండగే

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 27 : ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని రాచకొండ జాయింట్ సీపీ తరుణ్ జోషి, కలెక్టర్ హనుమంత్ కె.జెండగే సూచించారు. శుక్రవారం భువనగిరిలోని అరోరా ఇంజినీరింగ్ కళాశాల, ఆలేరు ఇండోర్ స్టేడియాలను ఆయన సందర్శించి డిస్ట్రిబూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటు కోసం భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్‌చంద్ర, అదనపు కలెక్టర్లు జి.వీరారెడ్డి, ఎ.భాస్కర్‌రావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, భువనగిరి ఆర్డీఓ అమరేందర్, భువనగిరి ఏసీపీ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు కలుగకుండా చూడాలి

భువనగిరి కలెక్టరేట్ : ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ హనుమంతు కె.జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మండల స్పెషల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్యాక్స్, ఐకేపీ, వ్యవసాయ శాఖ ద్వారా మొత్తం 312 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు వస్తుందని అంచనా వేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు తేమ శాతం పరీక్షించాలని, రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్రాల ఇన్‌చార్జిలు, ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది ఫోన్ నంబర్లు, ఏ మిల్లుకు ఏ సెంటర్ ట్యాగ్ లిస్ట్ స్పెషల్ ఆఫీసర్ల వద్ద ఉండాలని, త్వరగా అన్‌లోడ్ జరిగేలా చూడాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు, చౌటుప్పల్ ఆర్డీఓ జగన్నాథరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, డీఏఓ అనూరాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

వలిగొండ, అక్టోబర్ 27 : మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన పంబాల శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సింగారం వెంకటేశం, రాధారపు మల్లేశం, మల్ల కుమార్, శంకర్, లక్ష్మణ్, బీరప్ప పాల్గొన్నారు.





ప్రచారంలో భాగంగా బట్టలను ఇస్త్రీ చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కుమార్తె మన్వితారెడ్డి

## పైళ్ల మన్వితరెడ్డి ఇంటింటి ప్రచారం

భువనగిరి కలెక్టరేట్ : పట్టణంలోని 21, 24, 28వ వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కుమార్తె మన్వితారెడ్డి విసృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్‌ఎస్ నాయకులు సిద్దుల పద్మ, రత్నాపురం పద్మ, నక్కల చిరంజీవి, కౌన్సిలర్లు బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీబీనగర్ : భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని సతీమణి వనిత శుక్రవారం బీబీనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి పింగళ్‌రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, పట్టణాధ్యక్షుడు నారగోని మహేశ్, నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

- ఆ పార్టీ మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

వలిగొండ, అక్టోబర్ 27 : బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎం.తుర్కపల్లిలో నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి భువనగిరి నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తిరిగి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చిట్టెడి జనార్దన్‌రెడ్డి, ఆవుల నర్సింహ, కార్యకర్తలు పాల్గొన్నారు.



నాగిరెడ్డిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు

## ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 27 : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు కోరారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ నూతన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువజన విభాగం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిలువేరు మధు, నాయకులు పోల ప్రవీణ్‌కుమార్, ముల్లె నాగేంద్రబాబు, కంకల మహేశ్, మధుసూధన్‌రెడ్డి, చుక్క పద్మయ్య, జమ్ముల ప్రవీణ్, గుడిసె శేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



లింగబస్వేశ్వరుడి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## లింగబస్వేశ్వర స్వామి ఆలయంలో పూజలు

బీబీనగర్ అక్టోబర్ 27 : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మూడోసారి గెలుపొందాలని మండలంలోని పడమటి సోమవారంలో గల లింగబసవేశ్వర స్వామి ఆలయంలో బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి పింగల్‌రెడ్డి, సర్పంచ్ తలబోయిన గణేశ్ యాదవ్, మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్, యువజన నాయకులు మురళీకృష్ణ, జడల యశీల్‌గౌడ్, తలబోయిన నిఖిల్‌యాదవ్, నాయకులు ఎలుగల నరేందర్, ఎండీ మోహిన్, చింతల సుమన్‌రెడ్డి, శివ, బద్దం సురేశ్, జమ్మిగారు జనార్దన్, ఆల్వ బలవంతరెడ్డి పాల్గొన్నారు.